

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

23 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## రాష్ట్రం దివాళా తీసిందంటూ కాంగ్రెస్ చేస్తున్నది

# దివాళాకోరు ప్రచారమే

- ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లిలో ప్రచురితమైన
- డేటాను ప్రజల ముందుంచిన కేటీఆర్
- కేసీఆర్ సమర్థ పాలనకు ఈ గణంకాలే సజీవ సాక్ష్యం
- వాళ్లు చేసినవన్నీ తప్పుడు, బూటకపు ప్రచారలే

**హైదరాబాద్, అక్టోబర్ 22, నవభూమిప్రతినిధి:** బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేయటంతో పాటు...ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నవన్నీ దివాళాకోరు, తప్పుడు ఆరోపణలేనని కేటీఆర్ అన్నారు. ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లిలో ప్రచురితమైన ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్, అప్పుల నిర్వహణ, రిసోర్స్ మేనేజ్ మెంట్ ఇండెక్స్ సూచీలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి సహా కాంగ్రెస్ నేతలు ఎంత తప్పుడు ప్రచారం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఆర్థిక నిర్వహణలో2014-15 నుంచి 2022-23 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్న ఇండెక్స్ ను కేటీఆర్ ట్విట్టర్ లో షేర్ చేశారు. అప్పుల నిర్వహణ ఇండెక్స్, రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌లో నూ తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లిలో ప్రచురితమైన ఈ ఇండెక్స్ లను కేటీఆర్ ప్రజల ముందుంచారు. కేసీఆర్ గారి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ఆర్థిక నిర్వహణతో పాటు అప్పుల విషయంలో ఎంత క్రమశిక్షణగా వ్యవహరించిందో ఈ ఇండెక్స్ లోని గణంకాలే సాక్ష్యమని చెప్పారు. సత్యాలు, వాస్తవాలు ఇట్లా వుంటే.. కాంగ్రెస్ నాయకులు మాత్రం పొద్దున లేస్తే దివాలా తీసిన రాష్ట్రం అని దిక్కుమాలిన ప్రచారాన్ని చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను..420 హామీలను అమలు చేయడం చేతగాక అప్పులపై తప్పుడు ప్రచారం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు.

**కాంగ్రెస్ ది దివాళాకోరు, దిక్కుమాలిన ప్రచారం**

పదేళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో టాప్ గా నిలిపిన కేసీఆర్‌పై కావాలనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు తీర్చటం చేతకాక కేసీఆర్ పై బురద చల్లే కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రం దివాళా తీసింది...బీఆర్ఎస్ భారీగా అప్పులు చేసిందంటూ కాంగ్రెస్ చేసిన ప్రచారమంతా డొల్ల అన్నది ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టంగా ఉందని...దివాళా తీసిందల్లా కాంగ్రెస్ నాయకత్వం...వారి బుర్రలేనని మండిపడ్డారు. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందున్న వాస్తవాలను మసి పూసి మారేడు కాయ చేస్తామంటే జనం నమ్మరని చెప్పారు.

**తప్పుడు ప్రచారాలను ఎన్నోసార్లు ఎండగట్టాం**

బీఆర్ ఎస్ హయాంలో తెలంగాణ ఆర్థిక స్థితిపై కాంగ్రెస్..బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా అనేక సార్లు పక్కా లెక్కలతో సభ బయట..వెలుపలా వాస్తవాలను వెల్లిడించామని కేటీఆర్ చెప్పారు. ఆర్బీఐ నివేదికలు, కాగ్ గణాంకాలు, ప్రధాన మంత్రి ఆర్థిక మండలి రిపోర్టులు,ఆర్థిక వేత్తల విశ్లేషణలన్నీ కూడా తెలంగాణ ఆర్థిక సౌష్టవాన్ని, పటిష్ఠతను పదే పదే నిరూపిస్తున్నప్పటికీ తప్పుడు ప్రచారాలు చేయటం శోచనీయమన్నారు. చివరికి..కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రచురించిన సామాజిక ఆర్థిక నివేదికలో కూడా పదేండ్ల తెలంగాణ ఆర్థిక సత్తాను కండ్లకు కట్టే గణాంకాలను చెప్పక తప్పలేదన్నారు. ఇన్ని సత్యాలు కళ్లముందు కనిపిస్తున్నా క్షమించారని విధంగా తప్పుడు ప్రచారాలు చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి సత్యమే గెలుస్తుందన్నారు.

**రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేశాం**

సొంత ఆదాయం సమకూర్చుకోవడంలో తెలంగాణ ఎప్పుడూ దేశంలోనే అగ్రస్థానంలోనే ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. స్టేట్ ఓన్ టాక్స్ రెవిన్యూ లో టాప్ ప్లేసుల్లో వుంటూ..స్వంత కాళ్ల మీద నిలబడి స్వయం పోషక రాష్ట్రంగా ఎదిగిందిన్నారు. అప్పుల విషయంలో ఎప్పుడూ ఎఫ్ ఆర్ బీఎం పరిమితిని దాటకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించామన్నారు. జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రాల సరసన తెలంగాణ నిలిచిన విషయం తెలిసినప్పటికీ తప్పుడు ప్రచారాలతో పైశాచికం పొందారన్నారు. బీఆర్ఎస్ తీసుకున్న అప్పులు కూడా దీర్ఘకాలం కావటంతో వాటిపై వడ్డీల చెల్లింపు భారం కూడా స్వల్పమేనన్నారు. రెవిన్యూ వ్యయంలో వడ్డీల చెల్లింపు శాతం అతి తక్కువగా వున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ గారు చేసిన అప్పుల్లో సింహాభాగం మూలధన వ్యయం చేశారు. తద్వారా ఆస్తులు, సంపద సృష్టి జరిగిందని కేటీఆర్ చెప్పారు.

**అద్భుతాలు సృష్టించిన కొత్త రాష్ట్రం**

కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం ఒక తిరుగులేని ఆర్థిక శక్తిగా అవతరించిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవమని చెప్పారు. దశాబ్దాలుగా రాష్ట్రాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద స్టేట్స్ ను తలదన్నేలా ఒక కొత్త రాష్ట్రం ఎదగడం అద్భుతమని...దేశాన్ని పోషించే ఐదారు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలవటం కేసీఆర్ కృషి తో నే సాధ్యమైందన్నారు. జీఎస్డీపీ, ఓన్ ట్యాక్స్ రెవెన్యూ, తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, వ్యవసాయ ఉత్పత్తుల్లో ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ లో ప్రతి రంగాన్ని కేసీఆర్ టాప్ లో నిలిపారని గర్వంగా చెబుతానన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా నిర్వహించటం కారణంగానే ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ ఇండెక్స్ లో నంబర్ వన్ గా ఉన్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసినందుకు ఇప్పటికైనా ప్రజలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎంతో కష్టపడి గాడిన పెట్టిన ఆర్థిక వ్యవస్థను చేతకాని విధానాలతో నాశనం చేయవద్దని సూచించారు.

# సినీ నిర్మాత శివరామకృష్ణ అరెస్టు

- తెలంగాణ ఆర్కైవ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 84 ఎకరాల్ని కబ్జా చేసిన బూరుగుపల్లి
- 22 ఏళ్లుగా సర్కారు న్యాయపోరాటం
- శివరామకృష్ణను దోషిగా తేల్చిన సుప్రీం
- ఆర్కియాలజీ డైరెక్టర్ ఫిర్యాదు.. అరెస్టు



**హైదరాబాద్-నవభూమి:** నకిలీ పత్రాలు సృష్టించి, రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కేసులో ప్రముఖ సినీ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. శివరామకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఆర్కియాలజీ (ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) డిపార్టుమెంట్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, బిల్డర్ లింగం గౌడ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన రాయదుర్గం పరిధిలోని సర్వే నంబర్ 46లో 83 ఎకరాల భూమిని సినీ నిర్మాత శివరామకృష్ణ కబ్జా చేశారని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జరీనా పర్వీన్ ఈ ఏడాది ఆగస్టులో సీసీఎసలో ఫిర్యాదు చేశారు. దీనిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. భూ కబ్జా కేసు కావడంతో దానిని ఓయూ పీఎసకు బదిలీ చేశారు. దర్యాప్తు ప్రారంభించిన ఓయూ పోలీసులు నిందితులను ఈ నెల 17న అరెస్టు చేశారు. కాగా, ఆర్కియాలజీ డిపార్టుమెంట్‌లో బహమనీ, దక్కన్ రాజవంశాలతోపాటు.. కుతుబ్‌షాహీ, ఆదిలా షాహీ, షాజహాన్ చక్రవర్తి కాలం నుంచి మెఘలులు, అసఫ్ జాహీల వరకు దాదాపు 43 మిలియన్ల విలువైన రికార్డులను కలిగి ఉంది. రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్న క్రమంలో రాయదుర్గంలోని 83 ఎకరాలు, ఇబ్రహీంపట్నం పరి?ధిలోని యాచారంలో 10 ఎకరాల భూమికి సంబంధించిన పహాణీ, సేత్వార్‌లు కనిపించకుండా పోయాయి. ఈ భూములను సినీ నిర్మాత శివరామృష్ణ కబ్జా చేసినట్లు గుర్తించారు.

# ప్రజాభవన్‌లో ప్రజావాణి

**హైదరాబాద్, అక్టోబర్ 22, నవభూమి ప్రతినిధి.** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు



# మలేషియాకు మంత్రి తుమ్మల



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్యటనకు వెళ్లారు. ఆయిల్‌పామ్ సాగు విధానం, నూనె గింజల ఉత్పత్తి... తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియా బయలు దేరివెళ్లారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్‌పామ్ ప్రాజెక్టును మరింత విజయవంతం చేయటానికిగాను తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధ్యయనం చేయనున్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, అధికారులు సరోజిని, ఓఎస్డీ శ్రీధర్‌లు మంత్రితో పాటు వెళ్లారు.

# నేటి తరం యువ ఐఏఎస్ అధికారులకు ఒక మార్గదర్శి

- ◆ నక్సలైట్‌లకు ప్రభుత్వం మధ్యలో జరిగిన ప్రచ్ఛన్న యుద్ధం ముగింపుకు శాంతి చర్చల ప్రతినిధి
- ◆ ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలకు గౌరవ అధ్యక్షునిగా సేవలు అందించిన ఘనత ఆయనది
- ◆ పేదలు బడుగుల పక్షపాతి ఐఏఎస్ గాంధీగా పేరు పొందిన వ్యక్తి
- ◆ ఆయనే పద్మభూషణ్ ఎస్ ఆర్ శంకర్




(22 అక్టోబర్‌న 90 వ జయంతి సందర్భంగా వ్యాసం) సమాజంలో కొంతమందికి పదవుల ద్వారా గుర్తింపు లభిస్తుంది.మరికొందరు పదవులకే వన్నె తెస్తారు. అలాంటి వ్యక్తుల్లో ఎస్సార్ శంకరన్న ముందు వరుసలో ఉంటారు. భారతదేశంలోని పీడిత అణగారిన వర్గాల కోసం జీవితకాలం కృషి చేసిన మహానుభావుడు తొలి తరం ఐఏఎస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో జాయింట్ కలెక్టర్ గా జీవితాన్ని ప్రారంభించి కలెక్టర్ గా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా , 1990 2004 దశకంలో జరిగిన విప్లవ ఉద్యమాలకు ప్రజలు తల్ల దిల్లుతుంటే శాంతి చర్చల ప్రతినిధిగా , మానవతావాదిగా పేదల పక్షపాతిగా సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి ఐఏఎస్ పదవులకే వన్నె తీసుకొచ్చిన ఎస్ ఆర్ శంకరన్ సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువే..సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా శంకరన్ బాధ్యతలు నిర్వహించిన సందర్భంలో దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక్క ఏడాదిలోనే 120 కి పైగా జీవోలు జారీ చేసిన ఘనత ఆయనది. హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమశాఖగా మార్చడానికి సంబంధించిన జీవో వాటిలో ఒకటి. సమీకృత ఆదివాసీ అభివృద్ధి సంస్థ (ఐటీడిఏ)లను ఏర్పాటు చేయడంలో, గిరిజన ఉప ప్రణాళికలను ప్రవేశపెట్టడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. 1984లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటిని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. జీవితం మొత్తం అణగారిన వర్గాల ప్రజల బతుకుల్లో వెలుగులు నింపడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ఐఏఎస్ అధికారి ఎస్ అర్ శంకరన్. జీవితమంతా నిజాయితీగా గడపటమే కాదు, తనకంటూ సొంత ఇల్లు కూడా ఏర్పరచుకోని నిరాడంబరి. ఐఏఎస్ అధికారులు సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఏ స్థాయిలో సేవ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చో ప్రత్యక్షంగా ఆచరించి చూపించిన మహనీయుడు. రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పాలనా విభాగాలేవైనా సరే వారి ప్రథమ కర్తవ్యం అణగారిన వర్గాల సమస్యల పరిష్కారమే అని నమ్మి ఆచరించిన వ్యక్తి. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాలనావ్యవస్థను పరుగులు పెట్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది.శంకరన్, తమిళనాడులోని తంజావూరులో 1934 అక్టోబర్ 22న మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. కాని ఆయన కుటుంబమూలాలు కంటోన్మెంట్ లోని బొల్లారంలో ఉన్నాయి .1956లో ఐఏఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1959లో కర్నూల్ జిల్లా నంద్యాల సబ్‌కలెక్టర్గా, తర్వాత నెల్లూర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. 1971-73 మధ్యకాలంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఉన్న కుమారమంగళం వద్ద స్పెషల్ అసిస్టెంట్ సెక్రటరీగా పని చేసిన కాలంలో బొగ్గు గనులను జాతీయం చేయటంలో అయన పాత్ర అత్యంత కీలకమైనది. బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూస్తున్న స్థితిలో వారికి రాజ్యాంగపరమైన హక్కులను కల్పించడంలో ఆయన కృషి అభినందనీయం.1984 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సందర్భంలో శంకరన్ దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక్క ఏడాదిలోనే 120కి పైగా జీవోలు జారీ చేసిన ఘనత ఆయనది. అందులో 100కి పైగా ఉత్తర్వులు ఆయన సంతకంతోనే ఉంటాయి. హరిజన సంక్షేమ మంత్రిత్వశాఖను సాంఘిక సంక్షేమశాఖగా మార్చడానికి సంబంధించిన జీవో ఆయన జారీ చేసిన వాటిలో ఒకటి. ఆదివాసీల కోసం సమీకృత ఆదివాసీ అభివృద్ధి సంస్థ (ఐటీడిఏ)లను ఏర్పాటు చేయడంలో, గిరిజన ఉప ప్రణాళికలను ప్రవేశపెట్టడంలో ముఖ్యపాత్ర పోషించారు. 1984లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటిని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక అంశాలలో రాణించటానికి తగిన విధానాలు రూపొందించారు. 1976 లో వచ్చిన వెట్టిచాకిరీ నిషేధ చట్టం అయన కృషి ఫలితమే అని చెప్పవచ్చు. ఈ నిర్ణయం దేశంలో సంచలనం రేపింది. అప్పటినుండి ఐఏఎస్ కలెక్టర్ శంకర్ గా కాకుండా పీపుల్స్ శంకరన్ గా ఉన్నత స్థాయి అధికారుల సర్కిల్లో చెప్పుకునేవారు. అప్పటి త్రిపుర ముఖ్యమంత్రి స్వయంగా తమ రాష్ట్రంలో పనిచేయమని ఆయనను ఆహ్వానించారు.త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసినప్పుడు అక్కడ కేంద్ర పారామిలటరీ దళాల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు తన శక్తి మేరకు ప్రయత్నం చేశారు.భారత ప్రభుత్వం శంకరన్ సేవలను గుర్తించి 2005లో పద్మభూషణ్ అవార్డును ప్రకటించగా సున్నితంగా తిరస్కరించి తన నిరాడంబరతను చాటుకున్నారు.ఖమ్మం ఆదిలాబాద్ జిల్లాల్లో పని చేస్తున్నప్పుడు .ఆయనను బదిలీ చేయగా దానికి నిరసనగా ప్రజలు ఆందోళనకు దిగడం, వారికి ఆయనపై ఉన్న అచంచల విశ్వాసానికి, నమ్మకానికి నిదర్శనం. ఏ రోజూ ఆయన తన స్వంత పనులకు ప్రభుత్వ వాహనాన్ని వాడుకోలేదు. దానికి ఆయన వ్యతిరేకం. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నప్పుడు అక్కడి మహిళా కళాశాలలో సరియైన వసతులు లేవని తెలిసి కలెక్టర్ బంగ్లాను వాడుకోమని ఇచ్చిన ఘనత శంకరన్‌కే దక్కింది. బిళ్ళ బంట్రోత్ లేకపోతే ఆయనను కలెక్టర్‌గా గుర్తించడం కూడా కష్టమే. అంత సాధారణమైన జీవితాన్ని అయన గడిపేవారు. అందుకే పని చేసిన ప్రతి చోట ప్రజలు ఆయనను 'ఐఏఎస్ గాంధీ' అని పిలిచేవారు. పదవీ విరమణ అనంతరం తనకు వచ్చిన పెన్షన్ కూడా పేద ఎస్సి, ఎస్టీ విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు. పదవీ విరమణ అనంతరం, ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల కోసం మానవతా దృక్పథంతో మేధావులతో కూడిన "పౌర స్పందన వేదికను " ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి, నక్సలైట్లకు మధ్య చర్చలు జరగడంతో ముఖ్యమైన భూమిక పోషించారు. 2004లో ప్రభుత్వంతో మాట్లాడి నక్సలైట్‌లను శాంతి చర్చలకు ఆహ్వానింపజేయడంలో అనుసంధానకర్తగా వ్యవహరించారు. దేశచరిత్రలోనే దీనిని ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించవచ్చు. 1987లో ఆయనతో సహా ఏడుగురు ఐ ఏ ఎస్ అధికారులని నక్సల్స్ తూర్పుగోదావరి జిల్లా గుర్తేడులు.కిడ్నాప్ చేశారు. దళిత మానవహక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్‌తో కలిసి " సఫాయి కర్మచారి అందోళన్ " అనే సంస్థను స్థాపించి పాకీ పనివారి విముక్తి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించి ప్రభుత్వం వారి సంక్షేమం మీద దృష్టి సారించేలా చేశారు. ఆ ఉద్యమం వల్ల ఎంతోమంది చేతితో మలం ఎత్తే అమానవీయ విధుల నుంచి విముక్తి పొందారు. 1985 లో కారంచేడు ఘటన అనంతరం బాధితులకు పునరావాసం కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు.ఆ సమయంలో ఆనాటి ప్రభుత్వానికి తన భిన్నాభిప్రాయాలని స్పష్టంగా చెప్పారు.ప్రజా సంక్షేమానికే పూర్తికాలం అంకితమైన ఆయన 2010 అక్టోబర్ 7న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ లో ఆయన స్మారకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సామాన్యుల వద్దకు సుపరిపాలనను తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కింది. సాంఘిక సంక్షేమానికి ఆయన ఆద్యుడు. , " పూలే-అంబేద్కర్ " భావజాల ఫలాలను తనకున్న అధికారం ద్వారా పేద ప్రజలకు.అందించిన గొప్పవ్యక్తి శంకరన్.ఈనాటి యువ ఐ ఏ ఎస్ అధికారులకు ఆయన జీవితం స్ఫూర్తి దాయకం అని చెప్పవచ్చు. నేటితరం ఉన్నదా అధికారులకు ఒక మార్గదర్శి ఎస్ ఆర్ శంకరన్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అల్వాల్ లోని వెంకటాపురంలో 1992లో ఏర్పాటు చేసిన మహాబోధి విద్యాలయ సంస్థలకు ఎస్ అర్ శంకరన్ ట్రస్ట్ చైర్మన్ గా చాలా కాలం పాటు సేవలు అందించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన జీవితం పేదలు పీడిత వర్గాల పట్ల చేసిన సేవలు ఎప్పటికీ ఆదర్శనీయం .

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**94400 37196**

## చొప్పదండి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

### "నవభూమి" వార్తకు స్పందించి రైతు వేదికలో రెగ్యులర్‌గా కార్యక్రమాలు



**చొప్పదండి ,అక్టోబర్ 22 (నవభూమి):** చొప్పదండి మండలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా ఉంటున్నాయని అప్పట్లో " నవ భూమి" కథనం ప్రచురించింది. మండలంలో ఐదు రైతు వేదికలు ఉండగా అందులో ఒక చొప్పదండి రైతు వేదికలోనే వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉంది. మండల రైతులందరూ ఈ వేదికను ఉపయోగించే అవకాశం ఉంది. "నవభూమి" కథనం మేరకు మండల వ్యవసాయ అధికారులు రైతు వేదిక ల్లోనే రెగ్యులర్గా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు "నవభూమి"కి కృతజ్ఞతలు తెలిపారు. కాగా చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల నుండి వచ్చిన రైతులకు వరిపై కీటకాల నివారణ, ఎరువుల యాజమాన్యం, సాగులో మెలకువలు గురించి శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్లో వివరించారు. ఆయిల్ పామ్ సాగు గురించి ఉద్యానవన అధికారి సిహెచ్. రోహిత్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజశేఖర్, సాయి ప్రసన్న, రమ్య జ్యోత్స్న , సంపత్ పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా నిజానపురం చందు



**చొప్పదండి అక్టోబర్ 22 ( నవభూమి):** చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిజానపురం చందును నియమిస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక ఉత్తర్వులు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో జాబ్ మేళ

**మహబూబాబాద్, జిల్లా బ్యూరో నవభూమి** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నందు ఉద్యోగాల ఎంపిక కై అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 24.10.2024 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత గారు పేర్కొన్నారు.అభ్యర్దులు ఇంటర్/ఐ.టి.ఐ. తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ,ఆ పైన విద్యార్హత కలిగి పురుష అభ్యర్దులైతే 18-28 మధ్య స్త్రీ అభ్యర్దులైతే 18-35 మధ్య వయసు కలిగి ఉండాలని అన్నారు. ఎంపిక కాబడిన ఉద్యోగులకు ఉచిత వసతి కల్పించబడునని అన్నారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 24.10.2024 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంస్థ హెచ్.ఆర్. ప్రశాంత్ ఫోన్ నెం. 8523098024 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## సాంఘిక సంక్షేమ కళాశాలలో పారిశుద్ధ్య పనులు







**రాయపర్తి 22 అక్టోబర్ (నవభూమి ):** మండల కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పారిశుద్ధ్య పనులలో పాల్గొన్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్ , కళాశాల ప్రిన్సిపాల్ సరిత, కారోబార్ రామచంద్రయ్య, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ లేని వ్యవస్థను ఊహించగలమా

**రామకృష్ణాపూర్ అక్టోబర్ 22 నవభూమి** పోలీసులు లేని వ్యవస్థను ఊహించగలమా, వారి సేవలకు విలువ కట్టలేమని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యాయవాది డా రాజలింగు మోతె అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సలాం పోలీస్ వాల్ స్టిక్కర్ ను మంగళవారం స్థానిక సూపర్ బజార్ ఏరియాలో ఆవిష్కరించారు. అనంతరం రాజలింగు మాట్లాడుతూ కుటుంబాన్ని పండగలను సైతం త్యదించి ప్రజల కోసం పనిచేసే పోలీసుల సేవలు అనిర్వచనీయమన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినప్పుడు, ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వెనకడుగు వేయని ధీరులు పోలీసులని కొనియాడారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తూ విధి నిర్వహణలో ఎందరో అమరులైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజల మానప్రాణాలను కాపాడడంలో వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బాబురావు, క్రాంతి కుమార్, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నెంబర్ 233 అక్రమాలపై విచారణ

- ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణాల నిగ్గు తేల్చండి
- ఊర్కొండ ఎమ్మార్వోకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం

**కల్వకుర్తి,(ఊర్కొండ),అక్టోబర్ 22,(నవభూమి న్యూస్ ప్రతినిధి)::**–ఊర్కొండ పేటకు చెందిన సర్వే నెంబర్ 233 లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు కట్టి విక్రయిస్తున్నారంటూ మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్థానిక ఎమ్మార్వోను ఆదేశించారు. ఊర్కొండపేట శివారులో ఉన్న సర్వే నెంబర్ 233 లో ఉన్న 1.06 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మిస్తూ నోటరీ, బాండ్ల రూపంలో విక్రయిస్తున్నారని మంగళవారం మీడియాలో వెలువడిన కథనాలపై ఎమ్మెల్యే స్పందించారు. ఈ విషయంగా తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోను ఆదేశించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భూమిలో నిర్మిస్తున్న అక్రమ ఇళ్ల కారణంగా బీసీ హాస్టల్ కు వెళ్లే రహదారి కబ్జాకు గురైయిందని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వాటర్ సప్లైకు సంబంధించిన నిర్మాణాలు సైతం ఇదే భూమిలో ఉన్నాయని కూడా తన దృష్టికి వచ్చిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూమిలో బహిరంగంగా అక్రమ ఇళ్ల నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



### లక్ష్యసాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది

# బాధ్యతతో పని చేయాలి

### డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మురళీధర్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పల్లె దవఖానా, సమీక్షా సమావేశము డాక్టర్. జి మురళీధర్ డిఎంహెచ్ఓ గారి అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవ అవగాహన కార్యక్రమం లో భాగం గా పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల నియంత్రణలో గత మూడు నెలలుగా పాటు ఇంటింటి సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించగలిగామని అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అందుకోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భముగా డిఎంహెచ్ఓ. డాక్టర్. మురళీధర్ అన్ని కార్యక్రమాలు సమీక్షించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది బాద్యతతో పని చేయాలని, నిబద్ధత, సమయపాలన పాటించాలని ప్రణాళిక బద్ధం గా పని చేయాలని సూచించారు. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 100% గర్భిణీ లను 12 వారాలలోపే గుర్తించి నమోదు చేయాలని, అనిమియా ను త్వరితగతిన గుర్తించి పూర్తి స్థాయి చికిత్స ను అందచేయాలని, 102 వాహనములను ఉపయోగించుకొవాలని, వైద్య అధికారులు బర్త్ ప్లానింగ్ చేసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మాత్రమే పంపించాలని, 100% ఆసుపత్రి ప్రసవాలు చేయాలని, సాధారణ ప్రసవాలను పెంచుతూ సి-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. పుట్టుక తో వచ్చే రుగ్మతలు గుర్తించి చికిత్స అంద చేయాలని వయస్సు, ఎత్తు కు తగిన బరువు లేని వారిని గుర్తించి చికిత్స ను అంద చేయాలని, ఆర్‌బిఎస్‌కే బృందాల ద్వారా స్క్రినింగ్ నిర్వహించి అవసరమైన వారిని పిహెచ్‌సి వైద్యాధికారులు పరీక్షించాలని అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్‌సిడి వ్యాధుల స్క్రినింగ్ లో భాగముగా డయబెటిస్, హైపర్ టెన్షన్ రోగులకి ప్రతి నెల ఉచితంగా మందులు అందచేయాలని ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని, పల్లె దవఖానా వైద్యాధికారులు పిహెచ్‌సి వైద్యాధికారులతో సమన్వయంతో పని చేయాలని, ఓపి తరువాత వైద్యాధికారులు ఉప కేంద్రాలలో పని తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతి రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని, ఈ ఔషధి పోర్టల్లో మందుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. టెలీ కన్సల్టేషన్, ఈ - సంజవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, డీపీఎంవోలు రవీందర్ రావు వనకర్ సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, శ్రీరామ్ ఎన్ హెచ్ ఎం డి పీ ఓ రుక్మొద్దీన్, ప్రాథమికఆరోగ్య కేంద్ర, వైద్య అధికారులు డాక్టరు జ్వలిత, డాక్టర్ రవి, చైతన్య, ప్రియాంక, నందనదేవి, శారద, మీరాజ్ ,పల్లె దవఖానా వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు,మరిపెడ నుండి మహబూబాబాద్ రోడ్డు, రాజీవ్ విగ్రహం, కార్గిల్ చౌరస్తా, మాకుల పెద్ద చెరువు,డోర్నకల్‌లి గొల్ల బజార్, టీచర్స్ కాలనీ, ముత్యాలమ్మ గుడి రోడ్డు, భగత్ సింగ్ విగ్రహం సెంటర్, బతుకమ్మ పార్క్‌లలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించారు,తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించుటకు అవసరం ఉన్నచోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు,మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, సానిటేషన్, నిర్వహించాలని సూచించారు,పన్నుల వసూల లక్ష్యం పూర్తి చేయాలని, తద్వారా పట్టణాల అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు,పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం తడి చెత్త, పొడి చెత్త లపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటస్వామి, నరేష్ రెడ్డి, డిఇలు సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి

## స్కాలర్ షిప్‌లు,ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదలలో ప్రభుత్వం మొండి వైఖరి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్



**మెదక్ ప్రతినిధి నవభూమి** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకులో బుధవారం మెదక్ కలెక్టరేట్ ను ముట్టడి చేస్తున్నామని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి, దినాకర్ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు ప్రైవేటు కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనితెలిపారు. కావున విద్యార్థుల వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ లు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా రేణుక మాత అభిషేకం



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోయి. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని గౌడ సంఘం సభ్యులు అన్నారు.. మండల కేంద్రమైన కొల్చారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 43వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ పూజారి వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడిగా పోతుల వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ముంత కృష్ణయ్య





**వీపనగండ్ల అక్టోబర్ 23 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం గ్రామ రైతు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముంత కృష్ణయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా కత్తి నరసింహ, సిహెచ్ వెంకటయ్య, కోశాధికారిగా ఆవుల నారాయణ, కార్యదర్శిగా పెబ్బేటి మహేష్ లను గ్రామంలోని రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ,,, గ్రామంలోని రైతుల శ్రేయస్సు కోసం కృషి చేయడం జరుగుతుందని, రైతుల నుంచి వచ్చే ఆదాయ వనరులను రైతు కమిటీ, రైతుల అభిప్రాయం మేరకు రైతుల ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని గ్రామంలోని రైతులు కూడా రైతు కమిటీ సహకరించాలని అన్నారు. నూతనంగా గ్రామ రైతు కమిటీ ఎన్నికైన సభ్యులకు గ్రామ రైతు కమిటీ హర్ష వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్ బారిన పాడిన విద్యార్థులను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

- విద్యార్థులతో పనిచేయించడం ఏంటి?
- ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే



**మెదక్ నవభూమిప్రతినిధి:**మెదక్ జిల్లా హవెలిఘనపూర్ ఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతి పూలె గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విద్యార్థులు జెండాలు పాతే సమయంలో విద్యుత్ వైర్లకు తగిలినలుగురు విద్యార్థులకు విద్యుత్ షాక్ గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని పల్స్ హాస్పిటల్ లోవిద్యుత్ షాక్ కు గురైచికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందని విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు రజిత, వసంత, అనుష్క, గాయత్రి లు మాట్లాడుతూ పాఠశాలలో సార్ ఇనుప రాడ్ పాతుతుండగా సారుకు హెల్ప్ చేద్దామని మేము వెళ్ళాము కానీ ప్రమాదవశాస్తూ ఇనుప రాడ్ విద్యుత్ తీగలకు తాకి షాక్ వచ్చి చేతులకు గాయాలైనట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భానుచందర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ ఏదైనా పని ఉంటే పాఠశాలలో పని మనుషులను పెట్టి చేయించాలని ప్రస్తుతం చిన్నపాటి ప్రమాదం తో పోయింది కానీ ఏదైనా పెద్ద ప్రమాదం అయివుంటే ప్రాణాలు తీసుకొచ్చేవార అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పిల్లలతో పని చేయించవద్దని హెచ్చరించారు. ఆమె వెంట మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు . లావణ్య రెడ్డి, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాయ కులు మోహన్, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు

- మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ దొంత నరేందర్




**మెదక్ నవభూమిప్రతినిధి:** ఉద్యోగులకు సహజంగా రావలసిన ఐదు విడతల కరువు భత్యం, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో సమస్యల సత్వర సాధనకై భోజన విరామ సమయ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలక నుగుణంగాద్రవ్యోల్బణం ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెరగడం సహజం, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు కరువు బత్యం ప్రకటించిన అనంతరం అదే క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడం ఆనవాయితీ, కానీ కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కరువు భత్యం ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఐదు విడతల కరువు భత్యం దీర్ఘకాలంగా ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. కరువు భత్యం ప్రకటించాలని ఉద్యోగుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈనెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఐదు విడతల కరువు భత్యంతోపాటు ఉద్యోగుల అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు న్యాయంగా చేకూర్చే ప్రయోజనాలు నగదు రహిత ఆరోగ్య కార్డులు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఒప్పంద మరియు పొరుగు సేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అంశాలు నెరవేర్చే విధంగా మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రెండున్నర సంవత్సరాల కాలంగా కరువు భత్యం, ఉద్యోగులు దాచుకున్న సొమ్ము జిపిఎఫ్ అనేక రకాల పెండింగ్ బిల్లుల ఆలస్యం కారణంగా ఉద్యోగులు మనోవ్యథకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాసా స్టీరింగ్ కమిటీ సభ్యులు, మినికే రాజ్ కుమార్, మహేందర్ గౌడ్, ప్రణీద్ కుమార్, సంగయ్య, జగదీష్ చంద్ర, సాంసన్ జయాకర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు ఫజులుద్దీన్, రఘునాథ్ రావు, లీల, సంయుక్త కార్యదర్శి శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నరసింహులు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యురాలు దోమ మరియ, మంజుల, మెదక్ యూనిట్ అధ్యక్షులు రామా గౌడ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు నగేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు వెంకట్రాంరెడ్డి, కొంగోటి యాదగిరి, హిరాలాల్, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు సత్యనారాయణ, పిడి ఆనందం, కొండల్ రెడ్డి, మల్కాజి సత్యనారాయణ, గోలి కుమార్, ట్రెస్సా నాయకులు పరమేష్, లక్ష్మణ్, ఆరిఫ్ అలీ, శ్రీ హర్ష, సంగమేశ్వర్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నల ఆత్మీయ సమ్మేళనం

- ఘాన్సిమియాగూడా రేణుక ఎల్లమ్మకు పూజలు
- ప్రత్యేకఅతిథిగా మాజీఎమ్మెల్యే చౌలపల్లిప్రతాపరెడ్డి

**షాద్‌నగర్ నవ భూమి ప్రతినిధి:** షాద్ నగర్ నియోజకవర్గ గౌడన్నలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఘాన్సిమియా గూడా లో గల రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేణుక ఎల్లమ్మ దేవతకి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అమ్మవారి ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో వెలుగొందాలని, ఆయురారోగ్యాలతో నిత్య నిరంతరం ఇలా అందరూ కలిసిమెలిసి ఉండి మరెన్నో కార్యక్రమాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, గుండుమల్ల శ్రీనివాస్ గౌడ్,పోలేపల్లి మల్లేష్ గౌడ్, పరిగి శేఖర్ గౌడ్, నీల రవీందర్ గౌడ్, జి శ్రీశైలం గౌడ్, కొమ్మగంటి జగన్ గౌడ్, లంకాల రామన్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాదే విజయం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కేశంపేట్ మండలంలోని సంగెం, ఎక్లాస్కాన్ పేట్, భైర్కాన్ పల్లి మంగళిగూడ, ఆల్వాల్, కొత్తపేట్, కొనాయ్ పల్లి, సంతాపూర్, చౌలపల్లి గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు రొల్ల రఘురామ్ గౌడ్, బిజెపి సభ్యత్వ సహ ప్రముఖ్ కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో రెండవ రోజు బిజెపి సభ్యత్వం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వం చేయించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు మెంబెర్ లను,సర్పంచ్ లను, ఎంపిటిసి లను గెలుపుంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం స్వీకరించి నరేంద్రమోధీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగుస్తుంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి జిల్లా పార్టీకి అందించాలని కోరారు. పార్టీలో పదవులు రావాలంటే వ్యక్తిగతంగా 100 సాదారణ సభ్యత్వం చేయాల్సిందే అని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లలో రెండు వందల సభ్యత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లోరావుల యాదయ్య, విఠల్ గౌడ్, కుమార్, కోటి, వెంకటేశ్వర్ జి నర్సిములు, రాకేష్, చౌడం శ్రీను, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# రేపు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి

## ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.విజయ్ చారీ,నరేష్ రాథోడ్

## ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** అఖిల భారత విద్యార్థి సమైఖ్య ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. బుధవారం న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలలోని కలెక్టరేట్ ల ముట్టడి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగముగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, షాద్ నగర్ తరుపున 500 మంది విద్యార్థుల ఆధ్వర్యంలోని భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి సమస్యల పట్ల కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దారుణమన్నారు. అలాగే పెండింగ్లో 800 కోట్ల బకాయిలో ఉన్న స్కాలర్షిప్ల, ఫీజు రివర్స్మెంట్ వెంటనే విడుదల చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగానికి సంబంధించిన ప్రతి సమస్యపై ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.విజయ్ చారీ, నరేష్ రాథోడ్ ఉపాధ్యక్షులు రమేష్, గణేష్, తరుణ్ సహాయ కార్యదర్శి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి స్థలంపై కన్నేసిన కౌన్సిలర్ భర్త



**రామకృష్ణాపూర్ అక్టోబర్ 23 నవభూమి:** పట్టణం లోని స్థానిక జయశంకర్ విగ్రహం వద్ద సీఐటీయూ ఆఫీసు ప్రక్కన గల సింగరేణి స్థలంపై 22వ వార్డు కౌన్సిలర్ భర్త ఆక్రమణకు చూస్తున్నట్లు సీఐటీయూ నాయకులు ఆరోపించారు.మంగళవారం కబ్జాకు పాల్పడుతున్న కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం విలేకరులతో సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా కబ్జా కొరకు ఫోల్స్ పాతగా గ్రహించిన సింగరేణి యాజమాన్యం వెంటనే ఆ స్థలం చుట్టూ కంచె వేయడం జరిగిందని తెలిపారు.కానీ తాజాగా తిరిగి ఆ ఖాళీ స్థలంలో చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు అడుగుతున్నారని సాకుగా చూపుతూ రోడ్డు వేయిస్తామని చెబుతూ పెద్ద చెట్లను కూల్చివేయడంతో కంపెనీకి చెందిన సెప్టిక్ ట్యాంక్ పగిలి ధ్వంసం అయ్యాయాని మండిపడ్డారు. సీఐటీయూ యూనియన్ కార్యాలయం పక్కన ఉండడంతో యూనియన్ పై బురదజల్లేలా మాట్లాడడం సరైనది కాదని మండిపడ్డారు. గతంలోనూ ఆయన ఒక యూనియన్ కు మద్దతుగా ప్రచారం చేసిన సంగతి గుర్తుంచుకోవాలని, ఒక సిద్ధాంతం అనేది లేకుండా గెలిచిన పార్టీలలో తిరుగుతూ కార్మిక సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యాజమాన్యం సింగరేణి స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణి యాజమాన్యం మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం పన్నులు కడుతున్నందున కూడా ఎలాంటి అభివృద్ధి చర్యలు చేయడం లేదని, యాజమాన్యంతోనే పారిశుద్ధ్య పనులు లైటింగ్ లాంటి పనులు చేయించుకుంటున్నారని అన్నారు.సింగరేణి స్థలాల్లో ఉంటున్న రిటైర్డ్ కార్మికులకు ఎవరి కోటరు వారికిచ్చే సొంతింటి కలను నెరవేర్చే విధంగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేయాలి కానీ, ప్రజా ప్రతినిధుల పేరు చెప్పుకుంటు సింగరేణి స్థలాలను కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వామపక్ష పార్టీగా, యూనియన్ గా కూడా మద్దతు తెలిపి అధికారంలోకి తెచ్చుకున్నామని ఇలా అధికార పార్టీ పేరు చెప్పి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వ్యక్తిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ ఉపాధ్యక్షులు వి ఐలయ్య, ఆర్గనైజర్ ఎన్ శ్రీధర్ ఉన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై

# సంఘటితంగా ఉద్యమించుదాం

- పిడిఎస్‌యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు, సహాయ కార్యదర్శి కాంపాటి పృధ్వి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి లు కోరారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆఫీసులో పి.డి.ఎస్.యు. జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం రాచకొండ ఉదయ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు, కాంపాటి పృధ్వి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని తీవ్రంగా ఆక్షేపించారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టీ.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ పేద వర్గాల విద్యార్థులు చదివే హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్సులలో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు లేకపోవటంతో, పౌష్టికాహార లోపంతో కూడిన ఆహారం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని, హాస్టల్స్ ,రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు లేక ఇరుకు గదులలో చెప్పుకోలేని అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల గ్రూప్-1 ఉద్యోగాలకు ప్రధాన అడ్డంకిగా మారిన జీవో నెంబర్ 29 ని తక్షణమే రద్దు చేసి, జీవో నెంబర్ 55 ప్రకారం నియామకాలు చేపట్టాలని లేకపోతే అన్ని విద్యార్థి, నిరుద్యోగ యువతను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం 13 మందితో పి.డి.ఎస్.యు. మహబూబాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రాచకొండ ఉదయ్, అధ్యక్షులుగా బానోతు నందీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బోట్ల గౌతం, సహాయ కార్యదర్శిగా రామ్ చరణ్, కోశాధికారిగా గణేష్, మరో 8 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## షాద్‌నగర్ అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షునిగా సొంటె శ్రీనివాస్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కేశంపేట మండలంలోని కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శ్రీనివాస్ ను బహుజన్ సమాజ్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక రమేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గంలోని సీనియర్ మరియు ముఖ్యమైన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి, సొంటె శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బిఎస్పి షాద్నగర్ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, నాకు ఈ పదవి రావడానికి కారకులైన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి నియోజకవర్గ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పి లింగం, గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదిపాక ఆశీర్వాదం, గాదెపాక మోజెస్, తుప్పరి కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, దోమ హరికుమార్, శివగల ఆంజనేయులు, కొండేటి మహేందర్, కొండేటి శరత్, నీరటి రాజు, మొగిలిగిద్ద జయప్రకాష్, దొడ్డి చందు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదొడ్డిలో కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం

### వెంకటాపురం సిఐ బండారి కుమార్



**వాజేడు అక్టోబర్ 22 నవభూమి :-** మండల కేంద్రంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్ వాజేడు ఎస్సై ఆర్ హరీష్ తన సిబ్బందితో కలిసి గుమ్మడిదొడ్డి గ్రామంలో మంగళవారం సాయంత్రం కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో చొరబడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకూడదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది గుమ్మడిదొడ్డి మాజీ సర్పంచ్ జానకి రమణ పంచాయతీ కార్యదర్శి అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని ఎంపీకి వినతిఎంపీకి వినతిపత్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కల్వకుర్తి,అక్టోబర్ 22,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పోస్ట్ ఆఫీస్ భవనం లేక కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందుల గురవుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవిని కలిసి పోస్ట్ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, గొడుగు జలాలు, అదిరాల యాదయ్య,భాస్కర్,యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్, గోద యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కొప్పుసూరులో వైద్య శిబిరం ఏర్పాటు









**వాజేడు అక్టోబర్ 22 నవభూమి :-** మండల పరిధి మొరుమూరు గ్రామపంచాయతీ కొప్పుసురు గ్రామంలో మత శిశు సంరక్షణ వైద్యాధికారి యోహిత ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్ సిడి స్క్రీనింగ్ నిర్వహించారు.30 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి మధుమేహం, రక్తపోటు,నిర్ధారణ పరీక్షలు చేశారు.గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున చిన్నపిల్లలను బయటికి పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.క్షయ వ్యాధిగ్రస్తులకు తప్పనిసరి మందులు వాడాలని మధుమేహం. రక్తపోటు ఉన్నవారు నెలసరి మందులు వాడాలని ఆశా కార్యకర్త ద్వారా ఈ వ్యాధిగ్రస్తులకు మందులు వైద్యాధికారి ఆశ కార్యకర్తలకు తెలియజేశారు. జలుబు దగ్గు ఉన్నవారు కాచి వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూడు రోజులుగా నిల్వ ఉన్న నీరును పారబోయాలని తెలిపారు. బాలింతలు,గర్భవతులు,క్షయ వ్యాధిగ్రస్తులు, మధుమేహం.,రక్త పోటు, ఉన్న వారిని పరీక్షించి మందులు అందజేశారు. వాజేడు ప్రాథమిక వైద్యాధికారి కొమరం మహేందర్ ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సర్వే రికార్డులు వైద్య కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,సత్య నాగవేణి, అనుష, ఛాయదేవి, శేఖర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

◆ **దళారులను నమ్మిమోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం: కలెక్టర్ రాహుల్ రాజ్**

**నర్సాపూర్ నవభూమి::** మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వానాకాలం సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా కుల్చారం మండలం రంగంపేట ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా ప్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 497 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఇప్పటివరకు వరకు(255) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మిగిలిన సెంటర్స్ పూర్తిస్థాయిలో రాబోవు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తాయని వివరించారు రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారుఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారుఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఒఎన్ (ఇ %-% కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికిఒఎన్ ( ఎస్ %-% సన్నాలు) 1, 2, 3, 4...అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారుఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారురాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళు చేయాలని సూచించారు.నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు.ప్రభుత్వం సన్న రకం రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, దొడ్డు రకం రూ2,300ధరనిర్ణయించినందనివెల్లడించారు.కొనుగో కేంద్రాల్లో వాతావరణ అసమతుల్యతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా టార్పాలిన్లు, అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్ నుంచి 28 లక్షల గన్ని బ్యాగ్స్, గోడౌన్స్ నుంచి 3 లక్షల నూతన గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచామన్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలకు అవసరమాకు గన్ని బ్యాగ్స్ కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ప్రణాళిక బద్ధంగా అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈవో నవీన్ ప్యాక్స్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.





## బొల్లారం గ్రామంలో వేరుశెనగ పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్ గౌడ్



**వీపనగండ్ల అక్టోబర్ 23 నవభూమి** వీపనగండ్ల మండల లో రైతులు వేరుశనగ పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకుని అధిక దిగుబడి పొందుచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం బొల్లారం గ్రామ శివారులో వేరుసెనగ పంటను ఆయన పరిశీలించారు, ముఖ్యంగా వేరుకుళ్ళు తెగులు శనగపచ్చ పురుగు లద్దె పురుగులు వేరుశనగ పంటను ఆశించి నాశనం చేస్తున్నాయన్నారు, వాటి నివారణ కోసం వ్యవసాయ అధికారులు సూచించిన మందులనే వాడాలని రైతులకు సూచించారు, ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో ఇష్టానుసారంగా రైతులకు అందించే పురుగుమందులను వాడటం వల్ల దిగుబడి కోల్పోవాల్సి వస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు వంక తిరుపతయ్య,నరసింహ, రైతులు తదితరులు ఉన్నారు,

## బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక,,బాలీశ్వరి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారి

**వీపనగండ్ల అక్టోబర్ 23 నవభూమి** వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని అధికారులు, గ్రామ పెద్దల భాగస్వామ్యం బాలలతో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాలీశ్వరి మాట్లాడుతూ,, ప్రతి గ్రామంలోనూ ఇలాంటి కమిటీల ఏర్పాటు జరుగుతుందని గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా మార్చడం కోసం బాలల రక్షణ కమిటీ ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా, బాల బాలికలు తప్పనిసరిగా బడికి వెళ్లేలా, బాల కార్మికులు లేకుండా, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా వారి హక్కుల పరిరక్షణ కోసం కమిటి సభ్యులు కృషి చేయాలని కోరారు. తమ సమస్యలకు బాలలు వెల్లడించే అభిప్రాయాలకు సరైన విలువ లభించేలా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు గ్రామంలో పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ కమిటీ వెంటనే స్పందించి దాని పరిష్కరించడానికి ప్రయత్నిస్తె సంభందిత అధికారులకు సమాచారం అందించాలని అందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని జిల్లాలోనీ ప్రతి గ్రామ మండలం జిల్లాలో కుడా బాలల పరిరక్షణ కమిటి ఏర్పాటు జరుగుతుందన్నారు. లక్ష్మీనారాయణమ్మ ఐసీడిఎస్ సూపర్వైజర్ రాజేష్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ నాగరాజు పంచాయతీ కార్యదర్శి పల్లె దవాఖాన డాక్టర్ శ్వేత పాఠశాల ఉపాధ్యాయులు లోకయ్య పాఠశాల విద్యార్థులు శివ పార్వతి గణేష్ గ్రామ అంగన్వాడి కార్యకర్తలు సుగుణ వరలక్ష్మి మత పెద్దలు నజీర్ ఉషారాణి రేణుక జనార్ధన్ మల్లేష్ సురేష్ నరేష్ బాల చంద్రయ్య ఈశ్వరయ్య వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### నవంబర్ 5న ఛలో ఖమ్మం

# విజయవంతం చేయండి

- ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం విజయవంతం చేయాలని కరపత్రం విడుదల
- తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నవంబర్ 5వ తేదీన జరిగే గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ షాద్ నగర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయం ఆవరణలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల సారథి గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు అమరజీవి గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం నవంబర్ 5,6 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతున్న గిరిజన సమ్మేళనం విజయవంతం చేయాలని వారు కోరారు అదే విధంగా గూగులోత్ ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు కలిగిన ప్రజానాయకుడని వారు అన్నారు మైదాన ప్రాంత గిరిజనుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి తరతరాలుగా వెనకబాటుకు గురైన తండాలు గూడేలలో మంచినీళ్లు కరెంట్ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరించాలని తాండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ తో పాటు అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు గిరిజన ఉద్యమాలకు అంకితమై పనిచేసిన గొప్ప నాయకుడు ధర్మ గారు గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవడం అనేక పోరాటాలు చేశారని వారు అన్నారు పేదలపై గిరిజనులు రోజుకు దాడి తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ధర్మ స్ఫూర్తితో రాబోయే కాలంలో మరిన్ని ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం కోసం రాష్ట్రంలో గిరిజన ఉద్యమ నాయకులు మేధావులు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు విద్యార్థులు అందరికీ ఆహ్వానించి నవంబర్ 5 6 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతున్న గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు శ్రీను నాయక్,హీరు నాయక్,రాజు నాయక్,దీప్ల నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దు

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి టీడీపీ హితవు
- టిటిడి ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ అని మరవొద్దు
- తిరుపతి సౌకర్యాల విషయంలో పెద్దాయనను లాగడం మంచిది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై ఫిర్యాదు
- ప్రాంతాల గురించి అన్వేషణ మంచి సాంప్రదాయం కాదు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి వ్యవహారానికి సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖల అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మధ్యలో లాగడం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి తగదని టీటీడీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు హితవు పలికారు. మంగళవారం బక్కని నర్సింలు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి టీటీడీ లేఖల అంశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలపై ఆయన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖను పంపిస్తూ దాని ప్రతిని మీడియాకు విడుదల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ అని దీనిని అర్థం చేసుకోకుండా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన స్థాయికి మించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు “ఒక కన్నును పోడుచుకున్నారా? తెలంగాణ పై చిన్న చూపెందుకు? “అంటూ శ్రీవారి దర్శనం, వసతి గదులు కోసం తెలంగాణ ప్రజా ప్రతినిదుల నుండి లేఖలను తీసుకోకపోవడం బాదాకరమని, ఎపి నేతలకు తెలంగాణలో వ్యాపారాలు లేవా యాదగిరి గుట్ట, భద్రాద్రి దేవాలయాలలో ఆంద్రప్రదేశ్ ముఖ్యలకు దర్శనాలు కల్పిస్తున్నట్లు అనిరుద్ రెడ్డి తెలిపారని వివరించారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2 కళ్లు అనే సిద్ధాంతాంలో గోప్ప పవిత్రమైన అర్థం ఉందని గాయత్రి మంత్రంలో ఏడమ కన్ను యందు ఉన్న సపలత అనే గ్రంది ఉంటుంది.. ఈ గ్రంది ద్వారా పరాక్రమము అనే శక్తి జాగృతం అవుతుందని, కుడి కన్ను యందు ఉన్న విశ్వ అనే గ్రంది ద్వారా పాలన అనే శక్తి జాగృతం అవుతుందనీ చంద్రబాబు నాయుడు రేండు రాష్టాలు ముఖ్యమంత్రిగా సుదీర్గంగా పాలించినందు వల్ల రేండు కళ్ల సిద్ధాంతం చెప్పడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాను కోరునది ఏమనగా అంటూ లేఖను సంధించారు... మీ పార్టీ గౌరవ శాసన సభ్యులు అనిరూద్ రెడ్డి తన స్థాయిని మించి, ఉమ్మడి రాష్ట్రంలో మనందరికి ముఖ్యమంత్రిగా సేవలందించిన పెద్దాయన గురించి అమర్యాదగా మాట్లాడడం, అందులో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల వ్యాపారులు దైవ దర్శానాల గురించి ప్రస్తావించడం సహించ రానిదని విమర్శించారు. ప్రాంతాల గురించి మాట్లాడే ముందు ఏవరు ఏ ప్రాంతం నుండి, ఏ ప్రాంతానికి వలసలు వచ్చారో పెద్దలు సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన పుస్తకాలు చదివి ఒక నిర్ణయానికి రావడం మంచిదని హితబోధ చేశారు.హైదరాబాద్ ను స్వాతంత్ర్యం వచ్చే వరకు పాలించిన నిజాం పూర్వికులు టర్కీ దేశస్తులు కాగా గోల్కోండ కోటను ఏలిన ఖులీ ఖుతబ్ షాలు అరబ్ దేశస్తులు అన్నది మరచి పోరాదనీ, తిరుమల ఒక పవిత్ర పుణ్యక్షేత్రం అక్కడ రాజకీయాలు మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదన్నారు.తెలంగాణ ప్రజా ప్రతినిదులు ఉత్తరాలే కాదు, ఆంద్రప్రదేశ్ ప్రజా ప్రతినిదుల ఉత్తరాలు సహితం స్వీకరించడం లేదనీ దీనికి ముఖ్య కారణం సాదారణ భక్తుల సౌకర్యార్థం టి.టి.డి తీసుకున్న నిర్ణయంగా ఆయన వివరించారు.తెలంగాణ శాసన సభాపతి గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడిన సందర్భం గుర్తుంచుకోవడం సముచితం అనీ బక్కని పేర్కొన్నారు. టి.టి.డి ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ అందులో ముఖ్యమంత్రి చంద్రబాబుని లాగడం బావ్యం కాదనీ, గత ప్రభుత్వంలో జరిగిన కొన్ని సమస్యల వలన టి.టి.డి సాదారణ ప్రజలకు దగ్గరగా చేర్చాడానికి టి.టి.డి చేస్తున్న కృషికి మనం సహకరించాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నేను ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా అధ్యక్షునిగా ఉన్న నాడు ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మహబుబ్ నగర్ జిల్లా టిడిపి సాంకేతిక నిపుణుల విబాగం అధ్యక్షునిగా పని చేసింది మరిచి పోరాదని వివరించారు. ఇది ప్రజా స్వామ్య దేశం విదేశాలలో వ్యాపారులు, ఉద్యోగాలు విద్యను అభ్యసిస్తున్న మనం ప్రాంతాల గురించి అన్వేషణ మంచి సాంప్రదాయం కాదని శాసన సభ్యుడికీ హితవు చెప్పాలని ఘర్షణకు తావు లేకుండా నేను మీకు ఉత్తరం వ్రాయండం జరిగిందని నేను టి.టి.డి బోర్డు సభ్యునిగా ఉన్న నాడు సహితం సామాన్య భక్తులకు ఇబ్బంది కల్గించలేదని లేఖలో ప్రస్తావించారు.అనాడు కోండపై హెల్త్ వర్కర్లు స్ట్రైక్ చేస్తున్న సందర్భంలో.. నేను శాసన సభ్యునిగా, టిటిడి బోర్డు సభ్యునిగా అనాటి జెఇఓ గా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం, ఐ.ఎ.ఎస్ గారు కలిసి తిరుమలలో వీదులు, మోజీలు శుభ్రం చేయడం జరిగింది. కావున దేవ దేవుని దగ్గర అందరం సమానమే అనే భావన మరువరాదని కోరుతున్నాను అంటూ మాజీ ఎమ్మెల్యే బక్కని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను పంపించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జీడిపల్లి కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి,అక్టోబర్ 22,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ యువకుడు ఇరగదిండ్ల పెద్ద భీమయ్య 40 సంవత్సరాలు మృతి చెందడం జరిగింది.వివరాలు కి వెళ్తే జీడిపల్లి గ్రామానికి చెందిన ఇరగ దిండ్ల పెద్ద భీమయ్య గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఇరగ దిండ్ల పెద్ద భీమయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,భీమయ్య కుటుంబానికి 10,000,రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,ఇరగ దిండ్ల పెద్ద భీమయ్య కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసానివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కేంచ ఆంజనేయులు,తేనేటి కిష్టారెడ్డి,పి రమేష్ గౌడ్,కె రాములు,కే శ్రీశైలం,గణేష్ గౌడ్,కెశివ,పి,నిరంజన్ గౌడ్,ఎం భాస్కర్ పి ప్రవీణ్,బి సుధాకర్,మృతునికుటుంబ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

**కురవి అక్టోబర్ 22 నవభూమి:** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పట్ల మధు పాల్గొని మాట్లాడుతూ పలు డిమాండ్ లు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి కమిటీ ఆధ్వర్యంలో కురవి హైస్కూల్లోని పెండింగ్ ఉన్న టాఇలెట్స్ భవనం ముందు నిరసన వ్యక్తం చేస్తూ మన ఊరు మనబడి పనులు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థినిలకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతోపాటు జిల్లాలో ఎక్కడ కూడా మన ఊరు మనబడి పనులు కొనసాగడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ రివ్యూలు జరిపిన సరే ఫలితం లేకుండా పోయింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పెండింగ్లో ఉన్న మన ఊరు మన బడి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకు కన్వీనర్ గంగ సిరి జ్యోతి బస్సు ఎస్ఎఫ్ఐ కోరి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ మండల నాయకులు అఖిల్ మహేశ్ వినయ్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




## అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్ క్యూ2ఎఫ్ వై25 కోసం

# ఆదాయాలను నివేదిస్తుంది

◆ పిఏటి సంవత్సరానికి 29% పెరిగింది

**హైదరాబాద్, 22 అక్టోబర్ (నవభూమి)** అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్. ఢిల్లీ (ఎన్ సి ఆర్) ఆధారిత ఎమర్జింగ్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్ బి ఎఫ్ సి), సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి తన ఆదాయాలను ప్రకటించింది. %శ్రీ%ఇటీవల, కంపెనీ సప్లయ్ చైన్ ఫైనాన్సింగ్‌లో తన వ్యూహాత్మక ప్రవేశాన్ని ప్రకటించింది. ఈ చొరవ సంస్థ యొక్క ఉత్పత్తి సమర్పణలను విస్తృతం చేయడం మరియు వ్యవసాయ-ఆహారం, ఎఫ్ ఎం సి జి, ఎఫ్ ఎం సి డి మెటల్స్ మరియు ఇంజనీరింగ్ వస్తువులతో సహా విభిన్న రంగాలలో వ్యాపారాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం లక్ష్య పరిశ్రమ సరఫరా గొలుసులలో స్థిరమైన వృద్ధిని నడపడానికి సెట్ చేయబడింది. ఈ చొరవలో భాగంగా, అడ్విక్ క్యాపిటల్ ఒక ప్రముఖ అగ్రి-ప్రొడక్ట్ ఎఫ్ ఎం సి జి కంపెనీతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. వ్యాపార గోప్యత కారణంగా దాని గౌరవనీయ భాగస్వామి పేరును బహిర్గతం చేయలేనప్పటికీ, ఈ సహకారం దాని సరఫరా గొలుసు ఫైనాన్సింగ్ మోడల్‌ను విస్తరించడానికి పునాది వేస్తుందని కంపెనీ వాటాదారులందరికీ హామీ ఇవ్వగలదు.సప్లై చైన్ ఫైనాన్సింగ్ ఇనిషియేటివ్ యొక్క ముఖ్య లక్షణాలు టైలర్డ్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్‌ను కలిగి ఉంటాయి, ఇక్కడ వ్యాపారాలు అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ ఎంపికల నుండి ప్రయోజనం పొందుతాయి, వర్కింగ్ క్యాపిటల్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లు, ప్రత్యేకంగా తమ సరఫరా గొలుసు కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి రూపొందించబడ్డాయి.ఇంకా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సపోర్ట్ పొందబడుతుంది, ఈ నిధులతో కీలకమైన మౌలిక సదుపాయాల మెరుగుదలల వైపు మళ్లించబడుతుంది, కంపెనీలు తమ లాజిస్టిక్స్, స్టోరేజ్ మరియు డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తాయి.పాల్గొనేవారు ఆర్థిక నిర్వహణ మరియు ఉత్తమ పద్ధతులపై సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందుకుంటారు, కార్యాచరణ ప్రభావాన్ని పెంచడానికి వారిని శక్తివంతం చేస్తారు. ఈ చొరవ సరఫరా గొలుసులలో స్థిరమైన అభ్యాసాలను ప్రోత్సహిస్తుంది, ఇందులో పాల్గొన్న అన్ని వాటాదారులకు దీర్ఘకాలిక వృద్ధి మరియు స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది. ప్రిన్సిపాల్‌ని ఆశ్రయించకుండా ఏర్పాట్లు నిర్దేశించబడతాయి, సరఫరాదారులతో నేరుగా ఒకరికి ఒకరు ఫైనాన్సింగ్‌ను సులభతరం చేస్తుంది. ఈ విధానం మా కార్యాచరణ పరిధిని గణనీయంగా విస్తరింపజేసేటప్పుడు మరియు మొత్తం లాభదాయకతను పెంపొందించేటప్పుడు ఇప్పటికే ఉన్న ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

## సెలంగోర్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో

# ఎంఓయు కుదుర్చుకున్న హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్

**హైదరాబాద్, 22 అక్టోబర్ (నవభూమి):** హ్యాండిల్ ఫుడ్స్ మరియు అగ్రో ప్రొడక్ట్స్‌లో అగ్రగామిగా ఉన్న హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, ప్రభుత్వ సంస్థ అయిన పెర్బాదనన్ కెమాజువాన్ పెర్టానియన్ సెలంగర్ ("పికెపిఎస్" లేదా "సెలంగర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్")తో ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. మలేషియాలోని సెలంగోర్ రాష్ట్ర గౌరవనీయ ముఖ్యమంత్రి సమక్షంలో సంతకం చేయబడిన మలేషియాలోని సెలంగోర్ రాష్ట్రం. %మీాఖ% స్తంభింపచేసిన ఎముకలు లేని గేదె మాంసం సరఫరా కోసం హెచ్ఎంఏ మరియు %ాఖూా% మధ్య వ్యూహాత్మక ఉమ్మడి సహకారాన్ని వివరిస్తుంది మరియు రెండు సంస్థల నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా సవాళ్లను పరిష్కరించడానికి ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులతో సహా ఇతర కార్యక్రమాలను అన్వేషిస్తుంది.ఈ భాగస్వామ్యం హెచ్ఎంఏ యొక్క అంతర్జాతీయ పాదముద్రను విస్తరించడంలో ముఖ్యమైన దశను సూచిస్తుంది, ప్రత్యేకించి మలేషియా మరియు విస్తృత అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ (ఏషియన్) ప్రాంతంలో, కంపెనీ యొక్క ప్రపంచ మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది. ఈ ఎం ఓ యు భారతదేశం మరియు మలేషియా మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలను ప్రోత్సహిస్తుంది, వ్యవసాయ మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలలో పరస్పర వృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు ఇరు పక్షాలను సాధారణ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కోవడానికి అనుమతిస్తాయి, మాంసం ప్రాసెసింగ్ సాంకేతికత మరియు సరఫరా గొలుసు సామర్థ్యంలో పురోగతిని మరింతగా పెంచుతాయి. స్తంభింపచేసిన హలాల్ ఎముకలు లేని గేదె మాంసాన్ని వధించడం, చల్లబరచడం, ప్రాసెసింగ్ చేయడం, గడ్డకట్టడం మరియు ప్యాకింగ్ చేయడం వంటి సౌకర్యాలను పొందేందుకు వరుసగా ఏఎల్ఎం ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఏఎల్ఎం ఫుడ్), పంజాబ్ %ఁ% ఏఎల్ఎం ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఏఎల్ఎం), సహారన్‌పూర్‌తో ఫెసిలిటీస్ ఒప్పందాలు కుదుర్చుకుంది.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కురవి అక్టోబర్ 22 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగ్యా నాయకుడి తల్లి ఇటీవల మరణించగా ఆమె దశదిన కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం మంగళవారం హాజరయ్యారు. లింగ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో రాము నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్, శ్యామల శ్రీనివాస్, తుకారం నాయక్, యువ నాయకులు అనిల్, రవి, డాక్టర్ వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాజ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# భీమారంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినిలకు అవగాహన సదస్సు






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలోని అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు ఎస్ఐ కే.శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే. శ్వేత మాట్లాడుతూ పోలీస్ శాఖలోని వివిధ విభాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్తినిలను మంచి సంకల్పంతో భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఎదగాలని జీవితంలో జరిగే ఒడిదురుకులను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాలను పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె విద్యార్థినులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే శ్వేత మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి,ఊరుకొండ,అక్టోబర్22,(నవభూమిప్రతినిధి):–** ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి పరిధిలోని కాల్య తండాకుచెందిన పాత్లవత్ బదిలీ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డిమృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/– అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి నాయక్, నాయకులు మధురెడ్డి,శివారెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలో సైనిక్ విద్యార్థికి బంగారు పతకం

**చొప్పదండి, అక్టోబర్ 22 (నవభూమి):** కరీంనగర్ లో మంగళవారం జరిగిన చెస్ జోనల్ మీట్ లో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థి ఎన్.రిశ్విక్ బంగారు పతకం సాధించాడు. పదవ తరగతి చదువుతున్న రిషిక్ గత నాలుగు సంవత్సరాలుగా జాతీయ అంతర్జాతీయ పోటీలో పాల్గొని అనేక పథకాలు సాధించాడు. ఈసారి కూడా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని అందులో కూడా విజయం సాధిస్తాడని డైరెక్టర్ కెసి రావు అభినందించారు.



## తాండ్ర గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించిన

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,అక్టోబర్ 22,(నవభూమినికల్వకుర్తి ప్రతినిధి):–** కల్వకుర్తి మండలం లోని తాండ్ర గ్రామంలో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీసీ రోడ్డును ప్రారంభించారు.ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదిపు రెడ్డి.బ్యాండ్ బాజాలతో కోలాటాలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి స్వాగతం పలుకుతూ, తాండ్ర గ్రామంలో సీసీ రోడ్డు కు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,తాండ్ర గ్రామ అభివృద్ధి కోసం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అని తాండ్ర గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, అలాగే తన గెలుపు కోసం పాటుపడ్డాడని,తాండ్ర గ్రామంలో తమ సొంత ఖర్చులతో రోడ్డు వేయడం ఎంతో గొప్ప విషయమని,కాంగ్రెస్ పార్టీ తరఫున తాండ్ర గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని,తాండ్ర గ్రామఅభివృద్ధి కోసం తను పాటుపడతానని ఆయన తెలిపారు.అనంతరం యంగంపల్లి గ్రామ పంచాయతీ చెరువులో చేప పిల్లలను వదలడం జరిగింది.ఈ సందర్భంగా కాయితీ ఆశాదిప్ రెడ్డి మాట్లాడుతూ,సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని తన తండ్రి నేర్పిన బాటలో ప్రజలకు సేవలు చేస్తున్నానని,తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ తాండ్ర గ్రామము లోని పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి.కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి. కల్వకుర్తి బృంగి ఆనంద్ కుమార్ జిల్లెల సర్పంచ్ రాములు కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి జయసింహారెడ్డి.అశోక్. తాండ్ర గ్రామ వార్డ్ మెంబర్స్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఆసుపత్రిలో మందులు లేవని అడిగితే కేసులు పెడుతారా

**కాటారం,అక్టోబర్ 22 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ కక్షతో కాటారం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడి పై కేసు పెడతారా ఇంకెన్నాళ్ళు ఈ బెదిరింపులు అని హెచ్చరించారు.ఆసుపత్రిలో సమయ వేళలు ఉంటాయా, అదే సమయంలో పురిటి నొప్పులతో గర్భవతి వస్తె మీరు అందుబాటులో లేకుండా ట్రీట్ మెంట్ ఇస్తారు.భర్త చేతిలో అధికార పార్టీ,నా చేతి లో ఆసుపత్రి ఉందనీ ఎలా పడితే అలా ఆసుపత్రి నడిపిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ప్రజల అరోగ్య పరిస్థితుల పట్ల మీ ఆలోచన వుండాలి కానీ అధికార పార్టీ పట్ల మీ జేజే లు ఉండకూడదు అని అన్నారు.ఈ అహంకారం తో ముందుకు వెళ్దామంటే విద్యావంతులు, మేధావులు,మీ పై అధికారులకి ఫిర్యాదు చేస్తూ మిమ్మల్ని విధుల నుండి తొలగించే వరకు పోరాడుతామని అన్నారు.అలాగే పోలీసు అధికారులు రాజకీయ పార్టీల వైపే వెళ్ళడం తగదని,ఇకనైనా మేము ప్రజల పని చేస్తాం రాజకీయ నాయకుల కోసం కాకుండా అని ఇక నైనా మీరు మారాలని శ్రీధర్ బాబుకు జై కొట్టాలంటే కండువలు వేస్కుని జై లు కొట్టాలని అన్నారు.పోలీస్ అధికారుల పై జోడు శ్రీనివాస్ ఫైర్ అధికార పార్టీ అండదండలతో చలామణి అవుతున్న డాక్టర్ మౌనిక ఫిర్యాదు చేయడంతో ఎలాంటి ఎంక్వైరీ లేకుండా ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారని అన్నారు.శ్రీధర్ బాబు ఆదేశాల తో ఫిర్యాదు చేస్తే ప్రజలకి రక్షక భటులు అయి ఉండి మీరు ప్రజలని లోపలికి తీస్కెళ్తారా అని పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్ బాబు దగ్గర మెప్పు కోసం ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ లు మీ లాంటి వారి పేర్లు ముందుగానే రాసుకొని పెట్టు కున్నరని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రాగానే మీ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఐదు సంవత్సరాలు ఉద్యోగం చేస్తారా ఎల్లకాలం చేస్తారా అని ప్రశ్నించారు.ఆదివారం రోజున 8,9 గంటల మధ్య వ్యవధిలో ఒక వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రి ముందు వున్న ఎర్రగుంటపల్లి కి చెందిన అతను ప్రైవేట్ ఆస్పత్రిలో మెడికల్ స్టోర్ లో వెళ్లే పరిస్థితి లేని యెడల ప్రభుత్వము ప్రత్యేక దృష్టి పెట్టీ రోగులకి మెరుగైన వైద్యం అందిస్తుంది అనే ఆలోచనతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళడం జరిగింది. అదె క్రమంలో అక్కడ వున్న సదరు సిబ్బంది కి వ్యాధి గురించీ వివరించి మెడిసిన్ అడిగినచో ఆ మెడిసిన్ లేదు అని మర్యాద పూర్వకంగా కాకుండా అతని కంఠంలో నుండీ బెదిరించిన విధంగా వాయిస్ రావడంతో సంతోష్ అనే వ్యక్తి స్నేహితుడికి (బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అద్యక్షులు రామిళ్ళ కిరణ్ కు) కాల్ చేసి మిత్రమా నేను ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చీ మెడిసిన్ అడుగుతే ఇక్కడ వున్న సిబ్బంది ప్రవర్తించిన దాని పట్ల నా మనోభావాలు దెబ్బ తిన్నాయి అని తెలిపాడు.వెంటనే రామిళ్ళ కిరణ్ ఆసుపత్రి కి వెళ్ళి వివరణ అడుగగా వెంటనే విద్యాధికారి మౌనిక రామిల్ల కిరణ్ పై ఫైర్ అయి ముందు నీవు బయటకి వెళ్ళు అని దురుసుగా మాట్లాడిందని పేర్కొన్నాడు.అంతే కాకుండా వారినీ కించ పరిచే విధంగా మాట్లాడి వారి భర్త తో బేధిరింపు కాల్స్ చేయడం జరిగిందని తెలిపాడు. గత కొద్ది రోజుల క్రితం రామిళ్ళ కిరణ్ ప్రభుత ఆసుపత్రి తీరు పట్ల వార్త పత్రికల ద్వారా ప్రజలకి ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.అది దృష్టిలో పెట్టుకొని డాక్టర్ మౌనిక కిరణ్ పై ఇదే అవకాశంగా వాడుకొని అధికార అండదండలతో చలామణి అవుతూ ఆసుపత్రి లో జరిగే వ్యవస్థ గురించి ప్రశ్నిస్తే చంపిస్థాం అనే కోణం లో కేసులు పెట్టించడం జరుగుందని పేర్కొన్నారు. ఆసుపత్రి లో మందులు లేవని అడిగితే కేసులు పెడతారా, ప్రభుత్వ ఆసుపత్రి లు వుంది ఎందుకు అని ప్రశ్నించారు.ఇవన్నీ అవగాహన ఉన్న ఒక పార్టీ కి చెందిన నాయకుడు అడిగితే అధికార అండ దండలతో కేసులు పెడతారా అని ప్రశ్నించారు. అసలు ఏం జరుగుతుంది ప్రభుత్వ ఆసుపత్రి లో అని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో నిరుపేద ప్రజలు వైద్యం చేయించుకుంటారు కదా.. నిరుపేద వారి పట్ల వీళ్ళు ఇలాగే ప్రవర్తిస్తే ఇక ప్రభుత్వ ఆసుపత్రి లు ఉండటం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటే ప్రజల పట్ల అధికారులు దౌర్జన్యం చేయడమా,మండల ప్రజలు వైద్యాధికారి పై అధికారులు చర్యలు తీసుకుంటే బాగుండు అనే కోణం ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వరరావు,కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, ఎస్టి సెల్ సబ్ డివిజన్ అద్యక్షులు తైనెనీ సతీష్, మండల నాయకులు జక్కు శ్రావణ్,దుర్గారావ్, జాడి శ్రీశైలం,రామిళ్ళ రాజబాపు,మానెం రాజబాపు,వంగల రాజేంద్రచారి తదితరలు పాల్గొన్నారు.

